జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 4 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 6



## పార్టీ కి అండగా ఉండండి - అభివృద్ధి చేసి చూపిస్తా...

- గోపాలరావు పేట, తోగ్గుడెం గ్రామాల నుంచి కాంగ్రెస్ లో 60 కుటుంబాలు చేరిక.
- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే.
- ఏడూళ్ళ బయ్యారం జడ్పి పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడా ఏర్పాట్ల పరిశీలన



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**పినపాక, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):** పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని మీరంతా పార్టీ అండగా ఉంటే చాలు, మీ అభివృద్ధి కి 2 లో...



# కార్యాలయానికై కొట్లాట..!

మణుగూరులో ఆదివారం ఉదయం రాజకీయ ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఓ పార్టీ కార్యాలయం హక్కు విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య నెలకొన్న చిలిపి వివాదం చివరకు పెద్ద ఎత్తున ఘర్షణగా మారింది. పాత కాంగ్రెస్ కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మెరుపు ర్యాలీగా బయలుదేరి, ప్రస్తుతం బీఆర్ఎస్ తెలంగాణ భవన్ గా ఉన్న భవనాన్ని ముట్టడించారు. నినాదాలు, బాణసంచా, ధ్వంసకార్యాలు మణుగూరు పట్టణం ఒక్కసారిగా ఉద్రిక్తతతో నిండిపోయింది.

- ఒకే భవనం... రెండు పార్టీలు!
- మణుగూరులో కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య ఘర్షణ
- పట్టణంలో ఉద్రిక్తత, ప్రజల్లో ఆందోళన
- నాయకుల పోరు, కార్యకర్తల తగాదా



5 లో..

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే

**ఇల్లందు, నవంబర్ 3, ప్రజాజ్యోతి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం రెహమత్ నగర్ బోరబండ డివిజన్ల పరిధిలో గల స్థానిక నేతలతో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా ఆ ప్రాంత నాయకులతో ముఖాముఖి నిర్వహించారు. వార్డులలో అనుసరించాల్సిన వ్యూహాలపై స్థానిక నేతలకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కొండపల్లి సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ పరిశోధన సంస్థతో సింగరేణి ఒప్పందం...

- జవహర్ లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్తో ఒప్పందం...
- సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధనకు ఇదొక ముందడుగు



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 3 – ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పరిశోధనా సంస్థలతో కూడా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటోంది. సోమవారం నాగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న కేంద్ర గనుల శాఖ అనుబంధ స్వతంత్ర పరిశోధన సంస్థ అయిన జవహర్లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ వారితో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి, విస్తరణ తదితర అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమాచారం అందించడానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కలిసి పనిచేయడానికి ఒక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి

మిగతా 2 లో...

## పార్టీ కి అండగా ఉండండి - అభివృద్ధి చేసి చూపిస్తా...



(మొదటి పేజీ తరువాయి... )

తాను అండగా ఉంటానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని గోపాలరావుపేట, తోగూడెం గ్రామాల నుంచి 60 కుటుంబాలు స్థానిక కాంగ్రెస్ నాయకులు అచ్చా నవీన్, డొంకెన సాంబ శివరావు ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే పాయం కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనతో నిజమైన పేదలకు, మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరుగుతొందని, గత ప్రభుత్వ పాలనలో పేదలను కొట్టి పెద్దలకు దోచి పెట్టడం వల్లే ప్రజలు బీ ఆర్ ఎస్ ను చీదరించుకున్నారని, రాష్ట్రం లో ఏ ఎన్నికలు వచ్చినా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన వెంటే ప్రజలు ఉంటారని అన్నారు. బీ ఆర్ ఎస్ నాయకులు అహంకారం, అసహనంతో కాంగ్రెస్ పార్టీ మీద అర్థం లేకుండా మాట్లాడడం వల్ల ప్రజాధరణ కోల్పోయారన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం లో జడ్పీ హై స్కూల్ లో జరగనున్న అండర్ 17 క్రీడా ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గంలో మొదటిసారి రాష్ట్రస్థాయి క్రీడలు జరగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అచ్చా నవీన్, డొంకెన సాంబశివరావు, మల్లేశ్, కొండేరు సంపత్, బండారు సాంబ, సతీష్ చారీ, కొంపెల్లి నాగేశ్వరరావు, అంకతి సిద్దయ్య, రామకృష్ణ, జంపయ్య, సతీష్ పాల్గొన్నారు.

## జాతీయ పరిశోధన సంస్థతో సింగరేణి ఒప్పందం...

(మొదటి పేజీ తరువాయి... )

ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఒప్పందం ఉద్దేశాలను వివరించారు. సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున దేశ, విదేశాల్లో వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలని నిర్ణయించిందని, వీటిలో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పైన ప్రత్యేక దృష్టిసారించిందని తెలిపారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో కీలక ఖనిజాలు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధన రంగంలో దశాబ్దాల అనుభవం గల ప్రభుత్వ పరిశోధనా సంస్థలతో సాంకేతిక సహాయం, పరస్పర సహకారంతో వ్యాపార భాగ్యస్వామ్యంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయించామన్నారు . తాము ఒప్పందం కుదుర్చుకున్న జె ఎన్ ఏ ఆర్ డి డి సి సంస్థ అల్యూమినియం రంగంలోనూ, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కీలక ఖనిజాలపై పరిశోధనలు చేస్తూ పలు జాతీయ సంస్థలకు సాంకేతిక సహాయం అందిస్తోందని, అలాగే ఈ రంగాలలో వర్క్ షాపులు, అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఈ సంస్థతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. దేశంలోనే కాక విదేశాలలో కూడా సింగరేణి సంస్థ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో పరిశోధనలకు ఖనిజాల ఉనికి తదితర అంశాలు కచ్చితంగా నిర్ధారించుకోవడానికి ఈ పరిశోధన సంస్థ సహకారాన్ని తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో లభ్యమయ్యే ఓవర్ బర్డెన్ లో, ఎస్టీపీపీలోని ఫ్లైయాష్‌లో సింగరేణి సమీప ప్రాంతాల్లోని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి ప్రాథమికంగా నిర్ధారించబడిందని, దీనిపై లోతుగా పరిశీలించడానికి ఈ సంస్థ సహకారం తీసుకుంటామన్నారు. భూ విజ్ఞాన శాస్త్రం, ఖనిజ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి , శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటుందని తెలిపారు. వారి పరిశోధన శాలలను కూడా వినియోగించుకోవడానికి వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. సింగరేణితో ఒప్పందం కుదరటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణికి మైనింగ్ లో అపారమైన అనుభవం ఉందని, ఈ అనుభవంతో కీలక ఖనిజ రంగంలోనూ కచ్చితంగా రాణించగలదని అభిప్రాయపడ్డారు. తమ ఒప్పందం పరస్పరం లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, తిరుమలరావు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎంలు రాందాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణ మరో ఆరు నెలలు

- **మావోయిస్టు పార్టీ జగన్ పేరున లేఖ విడుదల**

**చర్ల, నవంబర్ 03:(ప్రజా జ్యోతి ):** తెలంగాణలో మరో ఆరు నెలలపాటు కాల్పుల విరమణ కొనసాగిస్తామని మావోయిస్టుపార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరు మీద లేఖ విడుదల చేసారు .ఆ లేఖలో ప్రియమైన ప్రజలారా గత ఏప్రిల్, మే, జూన్ నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు శాంతియుత వాతావరణం కొనసాగాలని పెద్దఎత్తున ఉద్యమాలు చేసారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించింది. ఈ క్రమంలో గత మే నెలలో మేము 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించాము. ఈ 6 నెలల కాలంలో అనుకున్న పద్ధతులను మా వైపు నుండి



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

కాల్పుల విరమణను మరో 6 నెలల పాటు కొనసాగిస్తున్నాము.

[illegible]

జగన్
అధికార ప్రతినిధి

అమలు జరిపి శాంతియుత వాతావరణం కొనసాగేలాగా వ్యవహరించాము. ఇదే శాంతియుత వాతావరణం కొనసాగాలని తెలంగాణ సమాజం కోరుకుంటున్నది.కావున ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటిస్తున్నాము. గతంలో కొనసాగిన విధంగానే మా వైపు నుండి శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషిచేస్తాము. ప్రభుత్వం వైపు నుండి కూడా గతంలో వ్యవహరించిన విధంగానే ఉండాలని కోరుతున్నాము.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న శాంతియుత వాతావరణాన్ని భంగం చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నది. ఇటువంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు, అన్ని సామాజిక వర్గాలు, సంఘాలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరుతున్నాము అని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరు మీద లేఖ విడుదల చేసారు .

## ఐఎన్టీయూసీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు

- **సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్...**



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 3 – ప్రజాజ్యోతి:** సింగరేణి సత్తుపల్లి ఉద్యోగులు ఎదురుచూస్తున్నటువంటి సత్తుపల్లి ఏరియా ఏర్పాటు జి.ఎం నియామకనికి సహకరించినందుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ , ఐఎన్టియుసి నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ సత్తుపల్లిలో 2005 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించారని తెలియజేస్తూ సింగరేణిలోనే అత్యధికంగా సత్తుపల్లి నుండి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి సంస్థ సత్తుపల్లి ఏరియా ఏర్పాటు , జి.ఎం నియామకానికి ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఏరియా ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రె స్ నాయకులు మట్టా దయానంద్ , ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , రీజినల్ సెక్రటరీ ఆల్బర్ట్ లకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్, మల్లారపు కొమరయ్య , రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి. ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ, నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి. ఆర్ సి.హెచ్.పి , నాయకులు కోటి , ఐ వి రెడ్డి , మురళి , రాము , వెంకటస్వామి , సతీష్, శ్రీకాంత్ , రాంబాబు , రాజేందర్ , గోపి , శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలి డిప్యూటేషన్ రద్దు చేయాలి

- **పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్**

**చర్ల, నవంబర్ ౦౩:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఉన్న హైస్కూల్లో 250 మంది విద్యార్థులకు ఇద్దరు ఇంగ్లిష్ టీచర్లు ఉన్నారు అని ఇద్దరు ఇంగ్లీషు టీచర్లలో ఒక టీచర్ని డిప్యూటేషన్ పై పంపించారు అని తిరిగి ఇంగ్లీషు ఉపాధ్యాయురాలుని నియమించాలని కోరుతూ ప్రగతిశీలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ పిడిఎస్యు మండల నాయకులు సోంపెల్లి జై కుమార్ మాట్లాడుతూ చర్ల మండలం పూర్తిగా వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతమని ఇక్కడ ఎక్కువమంది వారి పిల్లలని ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకి పంపి చదివిస్తుంటే ఒక్కసారిగా మధ్యలో ప్రధాన సబ్జెక్ట్ అయిన ఇంగ్లీషు టీచర్ సరితని డిప్యూటేషన్ పై పంపించారు అని దీనితో వెనుకబడినటువంటి విద్యార్థులకు నష్టం చేకూర్చి ఫలితాలు రాకుండా ఉండే అవకాశం ఉంది అని అన్నారు.. డీఈఓ, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తక్షణమే డిప్యూటేషన్ రద్దుచేసి ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నాం అని ఉపాధ్యాయులని రిసల్ట్ రాలేదని పేరుతోటి వారిపై చర్యలు ఇటు ఉపాధ్యాయులు లేక చదువుకోలేక విద్యార్థులు ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది కావున ఇవి దృష్టిలో పెట్టుకొని డీఈవో కలెక్టర్ స్పందించాలని కోరుతున్నాం అని అన్నారు .ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పివైఎల్ నాయకులు సోంపల్లి జయకుమార్ ప్రేమ్చంద్ అజయ్ కిరణ్ హర్షిత్ జస్వంత్ రమ రాణి తదితరులు పాల్గొన్నారు.




## దుర్గం గొల్లగూడెం ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలలో మెడికల్ క్యాంప్

- **విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

**దమ్మపేట, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలంలోని దుర్గం గొల్లగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఆరోగ్య పరీక్షా శిబిరం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను సమీక్షించి, అవసరమైన సలహాలు ఇవ్వడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పట్వారీగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి) నుండి మెడికల్ ఆఫీసర్ డా. డి. దివాకర్ వారి బృందంతో కలిసి పాఠశాలకు వచ్చి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. ప్రతి విద్యార్థినికి వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డా. దివాకర్ మాట్లాడుతూ, విద్యార్థినులు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాల్సిన అంశాలను వివరించారు. శుభ్రత, సమయపాలన, సమతుల ఆహారం వంటి అంశాలు విద్యార్థుల ఆరోగ్యానికి మేలు చేస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి. హెచ్. చంద్రకళ, ఏ.ఎన్.యం సరిత పాల్గొని వైద్య బృందానికి సహకరించారు. ఆరోగ్యంపై విద్యార్థినులలో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.వైద్య సేవలందించిన డా. డి. దివాకర్, వారి బృందానికి పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. శిబిరం సజావుగా సాగి, విద్యార్థినులలో ఉత్సాహం నింపిందని తెలిపారు.



## ఘనంగామహిళా వరల్డ్ కప్ విజయోత్సవ ర్యాలీ

- వాకింగ్ క్లబ్ ఆరోగ్య జీవన యాత్ర సభ్యుల సమక్షంలో



**జూలూరుపాడు నవంబర్ 3 ప్రజా జ్యోతి** జూలూరుపాడు మండల కేంద్రంలో సోమవారం ఆరోగ్య జీవన యాత్ర వాకింగ్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత భారతీయ క్రికెట్ మహిళా జట్టు వరల్డ్ కప్పు సొంతం చేసుకోవడంతో విజయోత్సవరాలి చేశారు ప్రపంచంలోనే బలమైన క్రికెట్ జట్లను ఓడించి ఫైనల్ లో కప్పు సాధించిన మహిళా జట్టుకు ప్రతి ఒక్కరు జేజేలు పలికారు ఎంతో గొప్ప విజయం అని చరిత్రలో సువర్ణ అక్షరాలతో వ్రాయించే ఘటన అని అన్నారు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. మన మహిళా శక్తి ఎంతో గొప్పదని అందుకు క్రికెట్ కప్ గెలవటమే నిదర్శనమని అన్నారు కార్యక్రమంలో ఆరోగ్య జీవన యాత్ర వాకింగ్ క్లబ్ సభ్యులు తిప్పర్తి శివ, షేక్ జానీ బండ్ల వెంకట్, పెండ్యాల నరేష్ తాళ్లూరి నవీన్, వేల్పుల బోసు ఉసికెల భాస్కర్, dr రమేష్ సాయి. సైదులు నాయక్ వేముల నాగేశ్వరరావు, వేముల గురునాథం, సక్రు మాస్టారు గుత్తామురళి, గడిదేస్ ప్రేమ్ కుమార్ దయానంద్ గ్రామీణ వైద్యులు నరసింహారావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు పోరాడుదాం

- సిపిఐ ఎం ల్ మాసలైన్ పార్టీ కేచ్చల రంగారెడ్డి



**భద్రాచలం టౌన్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):** భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో గల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆఫీసులో అమరవీరులకు జిల్లా నాయకురాలు కల్పన అధ్యక్షన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కేచ్చల రంగారెడ్డి ఆధ్వర్యంలో సంతాపం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 100 సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో స్వాతంత్రియ సాధన కోసం లక్షలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. భూమి,భక్తి విముక్తి కోసం పోరాడారు కొన్ని ఫలితాలు సాధించుకున్నారు.. ఆ క్రమంలోనే దేశానికి స్వతంత్రం వచ్చిందని కానీ ఆ ఫలితాలను దేశంలోని కొద్దిమందిగా ఉన్న పెట్టుబడిదారులు, దోపిడీదారులు స్వార్ధపరులు అనుభవించడం ఇది బాధాకరమైన విషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దేశంలోని సమస్యలు ముఖ్యంగా రైతు ,కార్మిక , యువజన పరిష్కారం కాలేదన పేదరికం దేశంలో తాండవిస్తుందని ధరల పెరుగుతున్నాయని,నిరుద్యోగం పెరిగిందని ఆయన అన్నారు.విద్య, వైద్యం, సాగు రంగా అభివృద్ధి కోసం రైతు రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ వారు చేసింది ఏమీ లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైగా దేశంలో మత కలహాలను దూరం అహంకారాన్ని రెచ్చగొడుతూ అధికార పబ్బాన్ని కాపాడుకుంటున్నారని ఆ ఫలితంగా దేశము అభివృద్ధి కుంటుపడుతుందని దేశ సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కావడం కావడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలందరూ ముఖ్యంగా యువతీ యువకులు నేడు దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగాన్ని పేదరికాన్ని పారదోలడానికి ముందుకు రావాలని. సాగు రంగం సమస్యల పరిష్కారం కోసం అమరవీరుల త్యాగాలను స్మరించుకొని ముందుకు పోవాలని పోరాడాలని ఈ దోపిడీ సమాజాన్ని తొలగించి ప్రజారాజ్యాన్ని సాధించుకోవాలని అందుకోసం మన విప్లవ వీరుల త్యాగాలు స్మరించుకుంటూ ముందుకు పోవాలని సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు మీ ఆశయాన్ని సాధిస్తామని నినాదాలు చేశారు..ఈ సభలో డివిజన్ నాయకులు సాయన్న, శివ, మహేశ్వరి ,కుమారి, కృష్ణవేణి, షకీరా, నసీమా ,పిరుదోజు,శాంతక్క తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం

- ర్యాగింగ్ నిరోధక చట్టం,దాని పరిణామాలపై అవగాహన
- ర్యాగింగ్ రహిత వాతావరణం విద్యార్థుల బాధ్యతలు
- అవగాహన ర్యాగింగ్ పట్ల జీరో-టాలరెన్స్ విధానం




**పాల్వంచ (రూరల్),నవంబర్ 3 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో నవంబర్ 3న ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.సంస్థలో ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని కొనసాగించడం, విద్యార్థుల్లో పరస్పర గౌరవం అవగాహనను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమానికి డీన్, ప్రిన్సిపల్ డా.ఎం.శ్రీహరి రావు (అడిషనల్ డైరెక్టర్ of మెడికల్ ఎడ్యుకేషన్ ) ఆధ్వర్యం వహించారు.ముఖ్య అతిథులుగా పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్,ఎస్ఐ కె. సుమన్,షీ టీం ఎస్ఐ రమాదేవి పాల్గొన్నారు.అధ్యాపకులు,అతిథి వక్తలు విద్యార్థులకు ర్యాగింగ్ యొక్క ప్రతికూల ప్రభావం,చట్టపరమైన పరిణామాలు,విద్యార్థుల బాధ్యతలపై అవగాహన కల్పించారు.సంస్థ ర్యాగింగ్‌పై జీరో–టాలరెన్స్ విధానం పాటిస్తుందని,అటువంటి ఘటనలను నిర్లక్ష్యం చేయరాదని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా విద్యార్థి ప్రతినిధులు ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ప్రమాణం చేసి,గౌరవం,స్నేహపూర్వకత,సహకార స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం చివరగా విద్యార్థులు ర్యాగింగ్ రహిత క్యాంపస్‌ను కొనసాగించేందుకు ప్రతిజ్ఞ చేయడం ద్వారా కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమానికి విద్యార్థులు విస్తృతంగా హాజరై మంచి ఆదరణ లభించింది.

## భారత మహిళా జట్టుకు అభినందనలు

- నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి



**భద్రాచలం టౌన్,నవంబర్ 3(ప్రజా జ్యోతి)** మహిళల వరల్డ్ కప్ ను కైవసం చేసుకుని భారతదేశ సత్తాని ప్రపంచమంతా చాటిన భారత మహిళా క్రికెట్ జట్టును నెహ్రూ కప్ క్రికెట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి ప్రత్యేకంగా అభినందించారు.భారత జట్టు మహిళలు వరల్డ్ కప్ ఫైనల్స్ లో రాణించిన తీరు దావహమన్నారు.తొలిసారి భారత మహిళా జట్టు వరల్డ్ కప్ దక్కించుకోవడం యావత్ భారత జాతి గర్విస్తోందని ప్రశంసించారు. భారత మహిళా జట్టు కెప్టెన్, ఆటగాళ్ల సేవలను గుర్తించి భారత ప్రభుత్వం వారికి సముచిత గౌరవాన్ని అందించాలని బాలయోగి ఈ సందర్భంగా కోరారు.

## చలో కలెక్టరేటను జయప్రదం చేయండి

- అఖిల భారత రైతు కూలీ సంఘం




**టేకులపల్లి,నవంబర్03,ప్రజాజ్యోతి:** రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని తడిసిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముత్యాలంపాడు పెట్రాంచెలకల గ్రామాలలో రైతులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భుక్య హర్జా భూక్యా నర్సింగ్ మండల అధ్యక్ష కార్యదర్శి ఎట్టి నరసింహారావు, గుగులోత్ రామచందర్ లు మాట్లాడుతూ ప్రభుత్వం సీసీఐ కొనుగోలు ప్రారంభించినప్పటికీ తేమ శాతం పేరుతో పత్తిని కొనుగోలు చేయడం లేదని అన్నారు.తడిసిన మొక్కజొన్న పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతు కు ఎకరానికి 50వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తారీఖున కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు రైతుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ రాములు,రామ్మూర్తి, కిషన్, మోతిలాల్, భీక్యా తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభం

- విద్యార్థుల కోసం శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సత్కార్యం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని చేతుల మీదుగా మధ్యాహ్న భోజన కార్యక్రమానికి శ్రీకారం
- ఫౌండేషన్ ఆధ్వర్యంలో 450 మంది విద్యార్థులకు ప్రతిరోజూ భోజనం






**పాల్వంచ (రూరల్),నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్వంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల సురేష్ రెడ్డి,సీపీఐ జిల్లా కార్యదర్శి సబీర్ పాషా,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, "ఫౌండేషన్ సామాజిక బాధ్యతలో భాగంగా 250 మంది విద్యార్థులకు యూనిఫాం దుస్తులు అందించగా,ఇప్పుడు విద్యా సంవత్సరమంతా సుమారు 450 మంది విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించాము," అన్నారు.కళాశాల సిబ్బంది విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని ఫౌండేషన్ దృష్టికి తీసుకువచ్చిన తర్వాత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.అనేక మంది విద్యార్థులు ఆరోగ్యకరమైన భోజనం తీసుకోలేకపోవడం వల్ల జంక్‌ఫుడ్ లేదా కేవలం నీటితోనే కాలం గడుపుతున్నారని,అందుకే వారికి పోషకాహార భోజనం అందించాలనే నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. "విద్యార్థుల అభివృద్ధి,ఆరోగ్యం,చదువులో ప్రగతి కోసం ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుంది.ఈ పథకం వచ్చే విద్యా సంవత్సరంలో కూడా కొనసాగుతుంది,"అని సురేష్ రెడ్డి వెల్లడించారు.కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు,విద్యార్థులు ఫౌండేషన్ తీసుకున్న ఈ సత్కార్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన ఐటీడీఏ ఏఈ





**టేకులపల్లి,నవంబర్03,ప్రజాజ్యోతి:** టేకులపల్లి గ్రంథాలయ భవనం పూర్తిగా శిథిలమైనదని భద్రాచలం ఐటీడీపీఓ కు అక్టోబర్ 22వ తేదీన నూతన నభవన కొరకు వినతిపత్రం అందజేయగా ఐటీడీఏ పీవో సానుకూలంగా స్పందించి, సోమవారం ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ శ్రీకాంత్ టేకులపల్లి గ్రంథాలయ భవనమును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు మాట్లాడుతూ భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్ నూతన భవనం కోసం ఇచ్చినటువంటి పత్రాన్ని సానుకూలంగా స్పందించి, అతి త్వరగా నూతన భవనం కోసం ఏర్పాటు చేసినటువంటి పిఓకు గ్రంథ పాలకుడు నాగన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గిరిజన ప్రజలు పోటీ పరీక్షలలో పాల్గొనేందుకు గ్రంథాలయంలో సాధన చేస్తుంటారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఒక లక్ష్యంతో గ్రంథాలయానికి వచ్చి పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు అని తెలిపారు.

## మనస్తాపంతో యువకుడు మృతి

**టేకులపల్లి, నవంబర్ 03, ప్రజాజ్యోతి :** మండలంలోని కొండంగుల బోడు గ్రామానికి చెందిన భుక్య వినోద్ కుమార్, తండ్రి బద్రు,వయసు 28 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగి,గత కొంతకాలంగా తనకు వివాహం కావడంలేదని, తన కంటే చిన్న వాళ్లకి పెళ్ళిళ్లు అవుతున్నాయని, తనలో తాను బాధపడుతూ, మనస్థాపం చెంది ఆదివారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయాడని వినోద్ కుమార్ తండ్రి అయిన భుక్య బద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ తెలిపారు.

## మల్లికార్జున ఆలయంలో రుద్రాభిషేకాలు, మహా అన్నదానం

- కార్తీక ద్వితీయ సోమవారం సందర్భంగా భక్తుల సందడి





**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 3,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీకమాస ద్వితీయ సోమవారం సందర్భంగా మహన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎస్ కంపెనీ డాక్టర్ లక్ష్మణరావు కుటుంబీకులు, ఖమ్మం వాస్తవ్యులు నామగిరి రుక్మిణి, కుమారుడు శేషబాబు ప్రధానంగా సేవలందించారు. స్థానికులు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి మహా ప్రసాదాన్ని స్వీకరించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బేల్‌సింగ్, ఆలయ చైర్మన్ మల్లాల నరసింహారావు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం పూలతో అలంకరించబడగా, దీపాల కాంతులతో భక్తి వాతావరణం అలరించింది. ఆలయ పురోహితులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీకమాసంలో ప్రతి సోమవారం స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తుల రద్దీతో కళకళలాడాయి. మహిళలు దీపారాధనలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం తరపున తాగునీటి, పార్కింగ్ సదుపాయాలు కల్పించబడ్డాయి. ఆలయ సిబ్బంది భక్తులకు సులభంగా దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. కార్తీకమాసం ముగిసే వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, భజనాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.మహిళ సేవకులు, అయ్యప్ప స్వాములు సేవా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు సహాయ సహకారాలు అందించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు “ఓం నమః శివాయ” జపాలతో ప్రతిధ్వనింపజేశారు.

# కార్మికుల సమస్యల పట్ల కృషి చేస్తున్న ఎఐటియుసి

- సమస్యలు పరిష్కరించకంటే సమ్మెకు సిద్ధం
- ఎఐటియుసి కె సారయ్య,నజీర్ అహ్మద్



**టేకులపల్లి,నవంబర్03,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కెఓసిలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్ ఆధ్వర్యంలో సోమవారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు గేట్ మీటింగ్ ఏర్పాటు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వర్కర్స్ యునియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు పాల్గొని, నూతనంగా ఎన్నుకున్న ఫిట్ కమిటీని యాజమాన్యంకు పరిచయం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డైరెక్టర్ పా ఒకసారి సంస్థ సీఎండీ తో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుండటం మితిమీరిన రాజకీయ జోక్యంతో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తున్నట్లు వారు అన్నారు.స్వంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎప్పటిలాగే యథాతథాంగా బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ విషయంలో లాభాల వాటాకు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని లాభాల వాటా కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా అనాడు ఏఐటీయూసీ పోరాటాలు చేసి సాధించిన హక్కు అని ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ రిటర్న్స్ విషయంలో దానికి సంబంధం లేకుండా కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ మీద రిటర్న్స్ యజమాన్యమే భరించాలని వారు డిమాండ్ చేసారు.ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ నీ తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.అన్ని కేడర్ స్కీమ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేయగా వాటి మీద కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు.అర్హత కలిగిన ఓవర్మన్ ల ప్రమోషన్ పాలసీ పట్ల కూడా ఆదేశాలు జారీచేయలేదని ఖాళీలు లేవని తాత్సారం చేయడం పట్ల గుర్తింపు కార్మిక సంఘం నాయకులు మండిపడ్డారు. క్లరికల్ ఖాళీలు పూరించాలని రెండు సంవత్సరాల నుండి కనీసం క్లర్క్ పోస్ట్ ల కోసం రాత పరీక్ష కూడా పెట్టకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ –1 విధానం తీసివేసి కార్మికులకు పాత పద్ధతిలోనే ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు.పలు సమస్యలపై సింగరేణిలో దశలవారీగా ఆందోళనలు నిర్వహించనున్నామని వారు తెలిపారు సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మె చేస్తామని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు అజ్మీరా కిషోర్,ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్, సహాయ కార్యదర్శి షెక్ సర్వర్, కరుణా శంకర్,జివి శ్రీనివాస్,వెంకట నర్సయ్య, కల్యాణ్, శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పత్తి వ్యాపారుల దుకాణాలు తనిఖీలు

- లైసెన్సులు తనిఖీ చేసిన స్పెషల్ గ్రేడ్ సెక్రెటరీ





**టేకులపల్లి,నవంబర్03,ప్రజాజ్యోతి :** మండలంలోని పలు ఫెర్టిలైజర్ షాపులు లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నారాని పక్క సమాచారంతో సోమవారం గోలియాతండా,టేకులపల్లి, సుక్కాలబోడు, కోయగూడెం గ్రామాలలో ఫెర్టిలైజర్ షాపు లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఇల్లందు మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ సెక్రెటరీ వి సుచిత్ర వారి పత్రాలను తనిఖీలు చేసి వారి వద్ద నుంచి మార్కెట్ రుసుము వసూలు చేశారు. టేకులపల్లిలో మార్కెట్ రుసుము 15వేల రూపాయలు వసూలు చేసినట్లు స్పెషల్ గ్రేడ్ సెక్రెటరీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రేడ్ 3 కార్యదర్శి ఈ.నరేష్ కుమార్, సూపర్వైజర్ ఎన్.శ్రీనివాసరావు సిబ్బంది రంజిత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని అంగన్వాడి బాత్రూమ్ ల నిర్మాణాలు

- మండలం వ్యాప్తంగా 16 అంగన్వాడీలకు మంజూరు
- బేస్మెంట్ లేకుండా నిర్మాణాలు



**జూలూరుపాడు నవంబర్ 3 ప్రజా జ్యోతి** జూలూరుపాడు మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం బాత్రూంలు మంజూరు చేయడం జరిగింది అట్టి నిర్మాణాలలో సరిగా పర్యవేక్షణ లేకుండా కట్టడాలు జరుగుతున్నాయని కనీసం బేస్ మెట్లు కూడా లేకుండా నిర్మాణలు తూతు మంత్రంగానే చేసి చేతులు దులుపుకునే కాంట్రాక్టర్లు పనులు చేస్తున్నారని దానికి నిదర్శనం జూలూరుపాడు మండలంలో ఎస్సీ కాలనీలో నిర్మాణం చేస్తున్నటువంటి బాత్రూమే నిదర్శనమని ముట్టుకుంటే ఉగిపడే గోడలు నాణ్యమైన ఇసుక, సిమెంట్ వాడకుండా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ కరువైందని తక్షణమే స్పందించి సరైన నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి వైరా నియోజకవర్గ ఇంచార్జ్ లాకవత్ నాగేశ్వరరావు అధికారులను డిమాండ్ చేశారు.

## వనవాసి పరిషత్ కి బియ్యం వితరణ



**చర్ల, నవంబర్ 03: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని వనవాసి పరిషత్ కి సోమవారం చర్లకు చెందిన కజ్జం భాస్కర్ – రజనీ దంపతుల కుమార్తె యశ్విత జన్మదినం సందర్భంగా విద్యార్థి నిలయానికి 50 కేజీల బియ్యం, పండ్లు, మాగంటి నాగేంద్ర – సునీత దంపతుల కుమార్తె మోక్షజ్ఞ జన్మదినం సందర్భంగా 25 కేజీల బియ్యం అందచేసారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల జన్మదినం సందర్భంగా డబ్బు వృదా చేయకుండా విద్యార్థుల చదువులకు సహకరించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు వనవాసీని ఎంచుకోవడం తమకు గర్వకారణమని అన్నారు. మారుమూల ఆదివాసీ విద్యార్థుల కొరకు సంస్థ కృషి చేస్తోందని, ఇందులో స్థానికులు బాగస్వాములు కావడం ఆనందదాయకమని తెలిపారు. విద్యార్థులు సైతం దాతల నమ్మకాన్ని వమ్ముచేకుండా క్రమశిక్షణతో మెలిగి ఉన్నత చదువులను అభ్యసించడం ద్వారా ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, లవన్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి బోసు, కజ్జం భాస్కర్, మాగంటి నాగేంద్ర పాల్గొన్నారు.



# కార్యాలయానికై కొట్లాట..!

"మణుగూరులో ఆదివారం ఉదయం రాజకీయ ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఓ పార్టీ కార్యాలయం హక్కు విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య నెలకొన్న చిలిపి వివాదం చివరకు పెద్ద ఎత్తున ఘర్షణగా మారింది. పాత కాంగ్రెస్ కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మెరుపు ర్యాలీగా బయలుదేరి, ప్రస్తుతం బీఆర్ఎస్ తెలంగాణ భవన్ గా ఉన్న భవనాన్ని ముట్టడించారు. నినాదాలు, బాణసంచా, ధ్వంసకార్యాలు మణుగూరు పట్టణం ఒక్కసారిగా ఉద్రిక్తతతో నిండిపోయింది."

- ఒకే భవనం... రెండు పార్టీలు!
- మణుగూరులో కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య ఘర్షణ
- పట్టణంలో ఉద్రిక్తత, ప్రజల్లో ఆందోళన
- నాయకుల పోరు, కార్యకర్తల తగాదా



● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి





### స్వాధీనమే లక్ష్యమై.. మెరుపు యాత్ర

ఆదివారం ఉదయం కాంగ్రెస్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మణుగూరులోని ప్రస్తుత బిఆర్ఎస్.., అప్పటి కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయం వైపు కదిలారు. "ఇది కాంగ్రెస్ నిర్మించిన కార్యాలయం... మాకే చెందింది!" అంటూ జై కాంగ్రెస్, జై రేవంత్ నినాదాలతో భవనాన్ని చుట్టుముట్టారు. అంతటితో ఆగకుండా బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు, బోర్డులు, ఫర్నిచర్ ధ్వంసం చేసి, పెట్రోల్ పోసి కాల్చివేశారు. ఆడ్డోచ్చిన గులాబి కార్యకర్తలను పిడిగుద్దులతో పక్కకు నెట్టారు. ఈ ఘటనలో కాంగ్రెస్స్ కార్యకర్తలు సహనాన్ని కోల్పోయి ముందుకు సాగారు. తరువాత కాంగ్రెస్ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ ఉద్రిక్తత దృశ్యాలు ఒకేసారి చోటుచేసుకోవడంతో పోలీసులు హుటాహుటిన రంగంలోకి దిగారు. 144 సెక్షన్ అమలు చేస్తూ, మరెవరూ ఇక్కడకు చేరకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఈ చర్యలకు ప్రస్తుత కారణం..!

ఇటీవలి రోజులుగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తన వ్యాఖ్యలతో మణుగూరు రాజకీయాలకు మంటలు రేపినట్లు స్థానిక వర్గాలు అంటున్నాయి. సామాజిక మాధ్యమాల్లో, ప్రజా వేదికల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ శ్రేణుల్లో ఆగ్రహానికి దారితీశాయి. "మా నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాయి," "ప్రజల సమస్యలపై స్పందించని ఎమ్మెల్యేలు బాధ్యత వహించాలి," వంటి మాటలు కాంగ్రెస్ వర్గాలకు నొప్పించాయని చెబుతున్నారు. అయితే "మా భవనం తీసుకున్న వ్యక్తి మాకు న్యాయం నేర్పాలా?" అంటూ కాంగ్రెస్ నాయకులు అంతర్గతంగా ఈ దాడి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### రేగా స్పందన..

ఘటన తరువాత రేగా కాంతారావు హైదరాబాద్ నుండి హుటాహుటిన మణుగూరు చేరుకున్నారు. ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, "భౌతిక దాడులు చేసేవారు పిరికివారు. దమ్ముంటే చట్టపరంగా రండి. నా వద్ద అన్ని పత్రాలు ఉన్నాయి — భవనం ఎవరిదో కోర్టు తేలుస్తుంది," అని ఆయన సవాల్ విసిరారు. అంతేకాక, "నేను లేని సమయంలో దాడులు చేయడం సిగ్గుచేటు. అంబేద్కర్ సెంటర్లో ఉంటాను, వచ్చి ఎదుర్కోండి," అని ఆయన కఠిన వ్యాఖ్యలు చేశారు.

### పాయం కౌంటర్..

"ఏడేళ్ల నిరీక్షణకు నేడు తెరపడింది. ఇది కేవలం కార్యాలయం కాదు, కాంగ్రెస్ గౌరవం. మా నిధులతో కట్టిన భవనాన్ని తిరిగి సాధించాం," అని అన్నారుఅదే సమయంలో "చట్టపరంగా మేము ఎదుర్కొనేందుకు సిద్ధమే కానీ, మా స్వాభిమానాన్ని వదలమని" స్పష్టం చేశారు.

### ప్రజాస్వామ్య దారిలోనే పరిష్కారం..

ఈ ఘటనపై పట్టణంలోని ప్రజలు, రాజకీయ పరిశీలకులు సమతుల్య అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రేగా చేసిన తీరు సరికాదు, కానీ కాంగ్రెస్ చేసిన మెరుపు దాడి కూడా న్యాయబద్ధం కాదు," అంటూ చాలా మంది పేర్కొన్నారు. భవనం హక్కు ఎవరిదో న్యాయవ్యవస్థ నిర్ణయిస్తుందని, ఈ విషయంలో హింసాత్మక మార్గాలు తప్పు అని.. ముట్టడి, ధ్వంసం, రోడ్డు స్థాయి పోరాటాలు సమస్యను మరింత ముదురుస్తాయి అభిప్రాయపడ్డారు. ఇక పోలీసులు రెండు పార్టీలను చర్చకు రప్పించే ప్రయత్నం చేస్తున్నాట్టు సమాచారం. పట్టణమంతా బందోబస్తు కట్టుదిట్టం చేయగా, "శాంతి భద్రతలు భంగం కలిగించేవారిపై చర్యలు తప్పవు" అని కూడా హెచ్చరికలు జారి చేస్తున్నారు. అయితే ఈ సంఘటనతో మణుగూరు మరోసారి తెలంగాణ రాజకీయ మ్యాప్ లో చర్చానీయాంశమైంది. భవనం స్వాధీనం వెనుక ఉన్న నిజమైన ఉద్దేశం "ప్రజా గౌరవం"నా లేక "రాజకీయ ప్రతీకారం"నా అన్నది ఇప్పటికీ చర్చనీయాంశమే.



### ప్రజల ఆసక్తి..

ఇప్పటివరకు "ఇది ఎవరిది?" అన్న చర్చ దశాబ్దాలుగా కేవలం రాజకీయ వాదోపవాదాల వరకే పరిమితమైందనుకున్నా.., ఇప్పుడు అది చట్టపరమైన దిశలో కదులుతున్నట్టు కనిపిస్తోంది. దీంతో భవనం నిర్మాణం నుంచి యాజమాన్యం మార్పు వరకూ ఉన్న ప్రతి పత్రం, పర్మిట్, బిల్లు, మునిసిపల్ రికార్డు వివరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ భవనం ఎప్పుడు, ఎవరి ఆధ్వర్యంలో నిర్మించబడింది? దీనికి అవసరమైన నిధులు నిజంగా కాంగ్రెస్ నిధుల ద్వారానే వచ్చాయా? బీఆర్ఎస్ నాయకత్వం తమ ప్రభావం ఉపయోగించుకుని పత్రాలు మార్చించుకుందా? మునిసిపల్, రిజిస్ట్రేషన్, బిల్లింగ్ రికార్డులలో పేర్లు ఎలా మారాయి? ఆ మార్పులు చట్టబద్ధమా లేదా కేవలం అధికార దుర్వినియోగ ఫలితమా? అనే అంశాలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. ఈ భవనం యాజమాన్యంపై ఉన్న అనుమానాలపై.. ఇందులో రిజిస్ట్రేషన్ పత్రాలు, ప్రభుత్వ రికార్డులు, స్థలదాత వివరాలు, నిర్మాణ ఖర్చులు, మరియు మార్పుల అంశంపై పూర్తి స్థాయిలో తెలుసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

## మద్యం వ్యసనంతో జీవితంపై విసుగు చెంది మహిళ ఆత్మహత్య

**దమ్మపేట, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన తోట నాగమణి (52) మద్యం వ్యసనంతో జీవితంపై విసుగుచెంది ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతురాలు నాగమణి ప్రతిరోజూ మద్యం సేవించడం అలవాటు చేసుకుని భర్తతో తరచుగా కుటుంబ కలహాలు పెట్టుకునేది. ఈ క్రమంలో నవంబర్ 2న రాత్రి సుమారు 9 గంటల సమయంలో తీవ్ర మనస్తాపానికి గురై తెలియని పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. తల్లి పరిస్థితి విషమించడంతో కుమారుడు తోట గోపీ, ఇతర కుటుంబ సభ్యులు ఆమెను అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించగా, చికిత్స పొందుతూ నవంబర్ 3న ఉదయం 4 గంటలకు మృతి చెందింది. ఈ ఘటనపై కుమారుడు తోట గోపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దమ్మపేట పోలీసులు క్రైం నంబర్ 289/2024, సెక్షన్ 194 బి.యన్.యస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సిఆర్ఎంటి టీం



**ఇల్లందు, నవంబర్ 3, ప్రజాజ్యోతి:** ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సిఆర్ఎంటి టీం డాక్టర్ గురుబిందర్ సింగ్ సిబ్బంది సోమవారం సందర్శించారు. హాస్పిటల్లో అందుతున్న పలు సేవల గురించి పేషెంట్స్, వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. క్యాడర్ స్ట్రెంత్ లేకున్నా జిల్లా కలెక్టర్ సహకారంతో డిసిహెచ్ఎస్ చొరవతో అందుతున్న సేవలను చూసి ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డియం అండ్ హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి, సిఆర్ఎంటి టీం డాక్టర్ గురుబిందర్ సింగ్ సిబ్బంది, ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, వైద్యులు రామ్ నివాస్, డాక్టర్ బన్సీలాల్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక శోభతో భద్రాద్రి

- శివయ్యకు చందనాభిషేకం
- రామాలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు





**భద్రాచలం, నవంబర్ 3,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో కార్తీమాసం రెండో సోమవారం సందర్భంగా పవిత్ర గోదావరి నదిలో భక్తులు తెల్లవారుజాము నుంచే స్నానాలు చేసి నదిలో దీపాలను వెలిగించారు. అలాగే ఒడ్డున ఉన్న సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాల వద్ద పూజలు నిర్వహించి, దీపాలను వెలిగించారు. అలాగే దేవస్థానం అనుబంధ శివాలయంలో స్వామి వారికి కార్తీక మాసం రెండో శని వారం సందర్భంగా చందనాభిషేకం, సాయంత్రం విద్యుత్తు అలంకరణ నుడమ దీపోత్సవం నిర్వహించారు. రామాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారు ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

# గిరిజనులు జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి




- **భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ వెల్లడి**

**భద్రాచలం, నవంబర్ 9,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏలో ప్రతి సోమవారం నిర్వహించే గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు .సోమ వారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన ఆర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం ఆర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి సౌర గిరి జల విద్యుత్ ద్వారా బోరు బావులు తవ్వించుకోవడానికి అనుమతి ఇప్పించుట కొరకు గిరిజనులు ఆర్జీలు పెట్టుకున్నారని పీవో వివరించారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు. చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఏవో సున్నం రాంబాబు, ఏ పీ ఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, జేడీఎం హరికృష్ణ, డి టి ఎల్ ఆర్ నాగేశ్వరరావు, ఇతర శాఖల సిబ్బంది మోహన్, భార్గవి, జోగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంకు రూ.40 లక్షలు విలువ చేసే వెండి గజ వాహనం అందజేత

- 31 కేజీల వెండితో తయారు చేయించిన భక్తులు





**భద్రాచలం, నవంబర్ 3, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంకు సోమవారం 31 కేజీల వెండితో తయారు చేయించిన గజ వాహనంను దేవస్థానం ఈవో కె.దామోదర్రావుకు భక్తులు అందజేశారు. హైదరాబాద్ కు చెందిన శంకర్ నారాయణ రాజ్యలక్ష్మి దంపతులు అనేక ఏళ్లుగా రామాలయంకు వస్తున్నారు. వీరు రామునిపై తమకున్న భక్తిని చాటుకునేందుకు భారీ విరాళం అందజేసేందుకు నిర్ణయించారు. ఈ క్రమంలో వారు వెండి గజ వాహనంను అందజేసి ముఖ్య ఉత్సవాల సమయంలో స్వామి వారి సేవలో ఉపయోగించాలని వారు దేవస్థానం ఈవోను కోరారు. ఇటీవల కాలంలో ఇంత భారీ విరాళం రామాలయంకు అందడం పట్ల దేవస్థానం అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే శంకర్నారాయణ – రాజ్యలక్ష్మి దంపతులకు స్వామి వారి ప్రత్యేక దర్శనం, ఆర్చన, శాలువతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు.

## రేపు భీష్మా రావు 40వ వర్ధంతి సందర్భంగా పుస్తకావిష్కరణ సభ

- సభకు హాజరుకానున్న తమ్మినేని, జాన్ వెస్లీ
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు




**భద్రాచలం, నవంబర్ 9,ప్రజాజ్యోతి :** భద్రాచలం మాక్సిస్టు పార్టీ డివిజన్ ఉద్యమ నిర్మాతలలో ఒకరైన భక్తుల భీష్మారావు 40వ వర్ధంతి సందర్భంగా ఆయన జీవితంపై రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం భద్రాచలం పట్టణంలోని జరగనుందని ఈ సభను పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం తమ ప్రాణాలను ఆర్పించిన బండారు చంద్రరావు భక్తుల భీష్మారావు శ్యామల వెంకటరెడ్డి పులి రామయ్య వంటి నాయకుల త్యాగఫలమే భద్రాచలం నియోజవర్గ అభివృద్ధి అని అన్నారు. అమరవీరుల త్యాగాలతో పులితమైన భద్రాచలం నియోజకవర్గం లో భీష్మ రావు గారి చరిత్ర తో కూడిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు బండారు రవికుమార్ తదితర నాయకులు హాజరవుతున్నారని అన్నారు. ఈ సమావేశానికి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఆధ్యక్షత వహించగా జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.